క్లుప్తంగా

ప్రకృతి వ్యవసాయంతో ఎక్కువ ఆదాయం



రైతులకు విత్తన ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న కాటసాని తిరుపాల్‌రెడ్డి

బనగానపల్లెరూరల్: స్థానిక పొదుపు భవనంలో ప్రకృతి వ్యవసాయం మండల ఇన్‌చార్జ్ మున్నీ ఆధ్వర్యంలో మంగళవారం సన్న, చిన్నకారు ఎస్సీ రైతులకు పీఎం- ఏజేఏవై పథకం కింద ఉచితంగా విత్తన ప్యాకెట్లు, వ్యవసాయ పరికరాలను వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయం చేపడితే తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వస్తుందని ఈ సందర్భంగా కాటసాని తిరుపాల్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో ఏఓ సుబ్బారెడ్డి, ప్రకృతి వ్యవసాయం అడిషినల్ డీపీఎం అబ్దుల్‌సలాం, కరీం, ఏఈఓ ఓబులేస్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, నాయకులు శంకర్‌రెడ్డి, గడ్డం వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనాథ మహిళ మృతి

బనగానపల్లె: స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి నేల మఠం వద్ద మంగళవారం అనాథ మహిళ శవం లభ్యమైనట్లు ఎస్‌ఐ రామిరెడ్డి తెలిపారు. దాదాపు మూడేళ్లగా ఈ మహిళ ఇక్కడే ఉంటూ పక్కనే ఉన్న అన్నదాన సత్రంలో భోజనం చేస్తుండేదని, అనారోగ్యంతో మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పొలిమేర పెద్దమ్మ విగ్రహ పునఃప్రతిష్ఠ



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

అవుకు : మండలంలోని లింగంబోడు గ్రామ సమీపంలో పొలిమేర పెద్దమ్మ గుడిలో మంగళవారం అమ్మవారి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించారు. వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కంటాంజనం ఏర్పాటుకు సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి దంపతులు సహకారం అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గడ్డం వెంకటేశ్వరరెడ్డి, గ్రామ పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ నాగకుమార్

సంజామల: రెండవ దశలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని ఎంపీడీఓ నాగకుమార్ తెలిపారు. మండల పరిధిలోని ఆకుమల్ల గ్రామ సచివాలయంలో గృహ నిర్మాణాలపై లబ్ధిదారులతో ఎంపీడీఓ సమావేశమయ్యారు. లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. సకాలంలో బిల్లులు మంజూరు అవుతున్నాయని లబ్ధిదారులు తమ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకొని తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎంపీడీఓ సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ బాల చంద్రుడు, వర్ ఇన్‌స్పెక్టర్ హజీవలి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ధ్యాన్‌చంద్ జయంతి

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మంగళవారం హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో హెచ్‌ఎం రాజయ్య, సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ జాన్ మేరీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడల్లో రాణించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గీత, ఫిజికల్ డైరెక్టర్ హర్ష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సన్మానం

అవుకు:అవుకు పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(బీసీ)లో తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు జిల్లా పరిషత్ బాలుర పాఠశాల తెలుగు పండితులు ఉల్లిగడ్డల మద్దిలేటి, బాలికల పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చంద్రగిరి సుమలతలను ఏపీయూస్ ఆధ్వర్యంలో సన్మానించారు. వారికి ఎంఈఓలు శ్రీధర్‌రావు, వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు.

సంజామల: మండల కేంద్రం సంజామల ప్రభుత్వ పాఠశాలలో జాతీయ క్రీడా, తెలుగు భాష దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం వ్యాయమ ఉపాధ్యాయుడు బాషా, తెలుగు పండితుడు శ్రీనివాసును ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. .అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, ఉస్సేనయ్య, వెంకట రంగన్న, పరమేశ్వర్ రెడ్డి, మాధవరెడ్డి, నరసింహ, ఉస్సేన్ బాషా తదిలరులు పాల్గొన్నారు.

కొత్తగా మురి'పింఛన్'

- బనగానపల్లె నియోజకవర్గానికి మరో 849 మందికి సామాజిక పింఛన్
- ఇప్పటికే పూర్తయిన వెరిఫికేషన్... సెప్టెంబర్ 1న అందనున్న సొమ్ము
- 37,145 చేరిన లబ్ధిదారులు సంఖ్య
- సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు



రాఘవరాజుపల్లెలో పింఛన్ అందజేస్తున్న వలంటీర్(ఫైల్)

కొలిమిగుండ్ల: రాజకీయ సిఫార్సులకు తావులేకుండా అర్హతే ప్రామాణికంగా అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతువులు తదితర అభాగ్యులకు పింఛన్‌లు మంజూరు చేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతుంది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం. లబ్ధిదారుల ఎంపికలో పూర్తిగా పారదర్శకత పాటించి రాజకీయాలు, కులం, మతం అనే తేడా లేకుండా అర్హత ఉంటే చాలు అన్నీ వర్గాల ప్రజలకు పింఛన్‌లు మంజూరు చేస్తు ప్రజల మన్ననలు పొందుతుంది. పింఛన్‌ల దరఖాస్తుల కోసం ప్రభుత్వ కార్యాలయాల వద్దకు ప్రదక్షిణలు చేయకుండానే వలంటీర్లు ద్వారా దరఖాస్తు చేసుకుంటే చాలు మంజూరు అవుతున్నాయి. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ల మంజూరులో మార్పులు తీసుకురావడంతో అర్హులందరికీ అందుతున్నాయి. ఏడాదికి రెండు మార్లు అర్హులందరికీ సామాజిక పింఛన్ మంజూరు వుతుంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక సీఎం వైఎస్ జగన్ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ మొత్తాన్ని రూ.2,250కి పెంచారు. తర్వాత రూ.2,500, అటుపిమ్మట రూ.2,750 పెంచారు. నాలుగు విడతలుగా మూడు వేల వరకు పెంచుకుంటూ పోతామని చెప్పినట్లుగానే ఇప్పటికే మూడు విడతలు పెంచారు. చివరగా వచ్చే జనవరి నుంచి పింఛన్ సొమ్ము రూ.3వేలు అందించనుంది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం. బనగానపల్లె నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాల్లో 36,296 పింఛన్‌లు ఉండగా తాజాగా ప్రభుత్వం కొత్తగా 849 పింఛన్‌లు మంజూరు చేసింది. లబ్ధిదారులు సంఖ్య మొత్తం 37,145 చేరింది. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించేందుకు క్షేత్ర స్థాయిలో అధికారులు ఎక్కడా పక్షపాతం లేకుండా వెరిఫికేషన్ చేశారు. కొత్తగా మంజూరైన వారికి కూడా సెప్టెంబర్ 1న అందనుంది పింఛన్ సొమ్ము.

నియోజకవర్గంలో కొత్తగా మంజూరైన పింఛన్‌లు

మండలం	పింఛన్‌ల సంఖ్య
కొలిమిగుండ్ల	165
అవుకు	151
సంజామల	116
కోవెలకుంట్ల	134
బనగానపల్లె	283

టీడీపీ హయాంలో పింఛన్ మంజూరవ్వాలంటే... ఓ లబ్ధిదారుడు చావాల్సిందే !

టీడీపీ ప్రభుత్వ హయాంలో పింఛన్ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పక్షపాతంగా జరిగేది. గ్రామాల్లో ఎంతో మంది అర్హులున్నా ఓ సంఖ్యకు మించి పెరిగేది కాదు. ఎంతో మంది అభాగ్యులు దరఖాస్తు చేసుకుని కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసినా నిరాశే మిగిలేది. - దరఖాస్తుదారులు తమకు ఎప్పుడు పింఛన్ మంజూరవుతుంది సారూ.. అని అడిగితే ... ఇప్పుడు తీసుకుంటున్న వక్తుల్లో ఎవరో ఒకరు చావాలనే సమాధానం వినిపించేది. ఏదైనా తిరకాసు జరిగిందంటే అది జన్మభూమి కమిటీ చేతివాటమే. ఇతరుల పేర్లు తొలగించి డబ్బు ఇచ్చిన వారి పేర్లు జత చేసే పరిస్థితి ఆ రోజుల్లో ఉండేది. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఆశతో ప్రతి సారీ దరఖాస్తు చేసుకున్నా చెత్తబట్టలకే పరిమితమయ్యే దుస్థితి.

గతంలో పింఛన్ సొమ్ము అందుకునేందుకూ తప్పని తిప్పలు!

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అరకొర పింఛన్ లబ్ధిదారులు సైతం ఆ సొమ్ము అందుకునేందుకు నానాపాట్లు పడాల్సి దుస్థితి. అధికారులు నాలుగైదు ఊర్లలో పంపిణీ చేయాల్సి ఉండేది. దీంతో లబ్ధిదారులకు ఎదురు చూపులు తప్పేవికావు. గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద తిండీతిప్పలు లేకుండా ఉదయం నుంచే నిరీక్షించేవారు అభాగ్యులు. కొందరు వృద్ధులు పింఛన్ కోసం నిరీక్షిస్తూ సొమ్మసిల్లిన సందర్భాలు కోకొల్లలు. ఇలాంటి సమస్యలన్నింటికీ వలంటీర్ వ్యవస్థతో చెక్ పెట్టారు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ప్రస్తుతం వానొచ్చినా..వరదొచ్చినా ఒకటో తేదీన ఠంచన్‌గా పింఛన్ అందజేస్తూ అవ్వతాతలు, అక్కాచెల్లె మన్ననలు పొందుతున్నారు వలంటీర్లు.

వెరిఫికేషన్ పూర్తి చేశాం



కొత్త పింఛన్‌ల మంజూరుకు సంబంధించి వెరిఫికేషన్ పూర్తి చేశాం. దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్ల వద్దకు వెళ్లి అర్హులా కాదా అని పూర్తి స్థాయిలో విచారించాం. ఉన్నతాధికారుల నుంచి సచివాలయాల వారీగా పింఛన్‌ల వివరాలు వచ్చాయి. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేపట్టాం.

– ప్రసాద్‌రెడ్డి, ఎంపీడీఓ

31న ఆర్థిక మంత్రి బుగ్గన రాక

బేతంచెర్ల: రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఈనెల 31న బేతంచెర్లకు వస్తున్నట్లు ఎంపీపీ బుగ్గన నాగభూషనం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి మంగళవారం తెలిపారు.గురువారం సా యంత్రం 4 గంటలకు పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీల్లో రూ. 40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని మంత్రి బుగ్గన ప్రారంభిస్తారన్నారు. పట్టణ ప్రజలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు ప్రోత్సాహక బహుమతులు

డోన్ టౌన్ : పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే వారికి ఆర్టీసీ ప్రోత్సాహక బహుమతులు అందజేయడానికి గిఫ్ట్ స్కీం ప్రవేశ పెట్టినట్లు డోన్ డిపో మేనేజర్ శశిభూషణ్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఆయన గిఫ్ట్ స్కీం వివరాలను వెల్లడించారు. డోన్ నుంచి కర్నూలు, కర్నూలు నుంచి డోన్‌కు పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించిన వారు దిగి పోయేప్పుడు వారి టిక్కెట్ వెనుక పేరు, అడ్రస్, సెల్ నంబరు రాసి డ్రైవరు వెనుక ఏర్పాటు చేసిన గిఫ్ట్ బాక్స్‌లో వేయాలన్నారు. 15 రోజులకు ఒకసారి లక్కీ డ్రా తీసి డిప్‌లో గెలుపొందిన ప్రయాణికులకు మొదటి, రెండవ బహుమతులు(రూ. 500 విలువ వస్తువులు) అందచేస్తామన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని కోరారు.

పల్లెల్లో స్థలాలపై రీసర్వే



రాఘవరాజుపల్లెలో ఓ ఇంటి వద్ద కొలతలు వేస్తున్న అధికారులు

కొలిమిగుండ్ల: పల్లెల్లోని నివాసాలు, ప్రభుత్వ భవనాలు, గ్రామ కంఠం స్థలాలను రీసర్వే చేసి నివాస యాజమాన్య ఆస్తి హక్కులను కల్పించేందుకు సర్వే చేస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఈఓఆర్డీ భార్గవిలత తెలిపారు. మంగళవారం చింతలాయిపల్లె పంచాయితీ పరిధిలోని రాఘవరాజుపల్లెలో నివాసాలతో పాటు ఖాళీ స్థలాలపై సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో చింతలాయిపల్లె, ఇటిక్యాల గ్రామ పంచాయితీల పరిధిలోని గ్రామాల్లోని ఆస్తులకు సంబంధించి సర్వే నంబర్, యజమాని పేరు, తండ్రిపేరు, విస్తీర్ణం సంబంధిత ఆస్తులు ఎలా సంక్రమించాయి తదితర వివరాలు సేకరించి కొలతలు తీసుకుంటామన్నారు. సర్వే మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి అయ్యాక ప్రభుత్వం ఆస్తుల యజమానులకు ధృవపత్రాలను జారీ చేస్తుందన్నారు. ధ్రువపత్రంలో యజమాని పేరు, తండ్రిపేరు, చిరునామా, గ్రామ పంచాయితీ కోడ్, ఆస్తికి సంబందించిన యూనిక్ నెంబర్ ఉంటాయన్నారు. గ్రామస్తులు ఆస్తుల రీసర్వేకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో విలేజ్ సర్వేయర్ కుల్లాయిరెడ్డి,వీఆర్వో సత్యనారాయణ, డిజిటల్ అసిస్టెంట్ నాగార్జున, ఇంజినీరింగ్ అసిస్టెంట్ గణేష్, వలంటరీ రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డు

డోన్ : 2022-23 సంవత్సరానికి ఏపి ప్రభుత్వం అందించే క్రీడా పురస్కారాలలో భాగంగా నంద్యాల జిల్లా డోన్ మండలం యు కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డు దక్కినట్లు హెచ్‌ఎం చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా కేంద్రం నంద్యాలలో సోమవారం ఇండోర్ స్టేడియం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సుధాకర్, యాజమాన్యపు కమిటీ చైర్మన్ అబ్దుల్ రజాక్‌తో పాటు తనకు ఎమ్మెల్సీ ఇసాక్ అవార్డును అందజేశారని హెచ్‌ఎం చంద్రశేఖర్ తెలిపారు.

క్రీడాకారులకు సత్కారం

హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా నంద్యాల జిల్లా క్రీడా పురస్కారాలలో యు కొత్తపల్లె పాఠశాల ప్రథమస్థానంలో నిలవడాన్ని పురస్కరించుకొని పాఠశాల పూర్వ విద్యార్థులు క్రీడాకారులను సోమవారం ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఇదేరోజు తెలుగు వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి కావడంతో తెలుగు ఉపాధ్యాయులు అబ్దుల్ రఫిక్, పీడీ సుధాకర్‌లను సన్మానించినట్లు హెచ్‌ఎం చంద్రశేఖర్ తెలిపారు.

అదేవిధంగా జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచిన పూర్వ విద్యార్థులు అబ్దుల్, దత్తమునిస్వామి, శ్రీ సాయి, జగదీష్, చిరంజీవులు, శరత్, మహేష్‌లను సన్మానించామన్నారు.

కృష్ణాష్టమి వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



కృష్ణాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి

అవుకు: సెప్టెంబర్ 6వ తేదీ నుంచి ప్రారంభమయ్యే కృష్ణాష్టమి వేడకల ఆహ్వాన పత్రికలు, పోస్టర్‌లను మంగళవారం స్థానిక సాయిబాబ ఆలయ ఆవరణలో ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఎంపీపీతోపాటు నాయకులు అవుకు సొసైటీ అధ్యక్షుడు చల్లా విజయ భాస్కర్ రెడ్డి, చల్లా అమర్‌నాథ్ రెడ్డి, అవుకు ఉప సర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి, దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డికి ఆహ్వాన పత్రికలను త్రైత సిద్దాంత ప్రబోధ సమితి, ఇందూ జ్ఞాన వేదిక అవుకు కమిటీ సభ్యులు అందజేశారు. అవుకు పట్టణంలోని మార్కెట్ వీధిలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి నిత్యం పూజలు నిర్వహిస్తామని, చివరిరోజు 10వ తేదీన పట్టణ పుర వీధుల్లో ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు, సభ్యులు నరేంద్ర, జయనాగేంద్ర ప్రసాద్, జయ ప్రసాద్, శ్రీనివాసులు, ప్రసాద్, రామక్రిష్ణారెడ్డి, నాగమద్దిలేటి పాల్గొన్నారు.

2న గుమ్మకొండలో బండలాగుడు పోటీలు

డోన్ : మండల పరిధిలోని గుమ్మకొండలో వెలసిన పాతపాలెం అభయాంజనేయస్వామి తిరునాల సందర్భంగా సెప్టెంబర్ 2న బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ బొమ్మిరెడ్డి దశరథరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్‌రాష్ట్ర పాలపండ్ల లోపు వృషభాలకు బండలాగుడు పోటీలు ఏర్పాటుచేశామన్నారు. ప్రథమ బహుమతి రూ.30వేలను శ్రీనివాసులు ఆచారి, ఈశ్వరయ్య ఆచారి, ద్వితీయ బహుమతి రూ.20వేలను కుమ్మరి రామేశ్వరయ్య, తతీయ బహుమతి రూ.10వేలను రుద్రయ్యగౌడ్, నాల్గవ బహుమతి రూ.5వేలను సుకాలినాయుడు అందజేస్తారని సర్పంచ్ తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కోవెలకుంట్ల: వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్‌ఐ వెంకటరెడ్డి సూచించారు. కోవెలకుంట్ల- నంద్యాల ఆర్‌అండ్‌బీ రహదారిలో స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం ఎస్‌ఐ వాహనాల తనిఖీ నిర్వహించారు. నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లె, తాడిపత్రి తదితర ప్రాంతాలవైపు వెళ్తున్న వాహనాలను ఆపి రికార్డులు పరిశీలించారు. ఆర్సీ, లైసెన్స్, హెల్మెట్ తదితర రికార్డులు లేని వాహన చోదకులకు జరిమానా విధించారు.

సంజీవనగర్‌లో విద్యుత్ స్తంభాల ఏర్పాటు

బేతంచెర్ల: పట్టణంలోని సంజీవనగర్ కాలనీల్లో గట్ల నరసింహస్వామి ఆలయం సమీపాన నివాసం ఉంటున్న ప్రజలు విద్యుత్ స్తంభాలు లేక ఇబ్బందులు పడుతుండేవారు. సమస్యను నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా విద్యుత్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి 12 విద్యుత్ స్తంభాలు మంజూరు చేయించారు. ఎన్నో రోజులుగా అభివృద్ధికి నోచుకొని కాలనీల్లో డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్లు వేయడమే కాకుండా నూతనంగా మంగళవారం విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తుండటంతో కాలనీ రూపు రేఖలే మారిపోతున్నాయి.

పిచికారీతో పంటలను కాపాడుకోవాలి

డోన్ టౌన్ : నీటి బెట్ట నుంచి పంటలను కాపాడుకునేందుకు కరాకు 4 కిలోల యూరియా లేదా 13-0-45 ఎరువు 2కిలోలు 200 లీటర్ల నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలని ఏఓ అబ్దుల్ షఫీ సూచించారు. స్థానిక కార్యాలయంలో ఆయన మంగళవారం మాట్లాడుతూ వేరుశనిగ, కంది, ఆముదం, సజ్జ పంటలను కాపాడుకునేందుకు పై విధంగా పిచికారీ చేయాలన్నారు. రైతులకు అవగాహన కల్పించాలని ఆర్బీకే సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు.

ఉద్యాన పంటలు నమోదు చేసుకోవాలి



అరటితోటలో ఈ క్రాప్ బుకింగ్ చేస్తున్న ఉద్యానశాఖ అధికారులు

ప్యాపిలి: ఉద్యాన రైతులు సాగు చేస్తున్న పంటలకు కూడా ఈ క్రాప్ నమోదు చేస్తున్నట్లు ఉద్యానశాఖ అధికారిణి కళ్యాణి తెలిపారు. మండల పరిధిలోని ఊటకొండ, గోపాలనగరం తదితర గ్రామాల్లో చేపడుతున్న ఈ క్రాప్ బుకింగ్ కార్యక్రమాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యానశాఖ అధికారిణి మాట్లాడుతూ ఖరీఫ్‌లో పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం ఆమె అరటి, దానిమ్మ, చీనీ తోటలను పరిశీలించి రైతులకు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో రైతుభరోసా సిబ్బంది ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

లింగ వివక్షను రూపుమాపాలి

డోన్ టౌన్ : సమాజంలో లింగ వివక్షను రూపుమాపి భ్రూణ హత్యల నివారణకు మహిళలు చొరవ చూపాలని గర్భస్థ పిండ పరీక్ష నివారణ కమిటీ సభ్యులు, సామాజిక కార్యకర్త మమ్మద రఫీ సూచించారు. పట్టణంలోని మహిళా కళాశాలలో మంగళవారం భ్రూణ హత్యల నివారణ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశ గణాంకాలు పరిశీలిస్తే ఆడ పిల్లల నిష్పత్తి తగ్గుతుందన్నారు. చట్టం ప్రకారం భ్రూణ హత్యలకు పాల్పడినా, ప్రేరేపించినా చట్టరీత్యా శిక్షార్హులు అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాధేశ్యామ్, విద్యార్థినులు పాల్గొన్నారు.

నేటి నుంచి పాలిటెక్నిక్ కళాశాలలో చివరి కౌన్సెలింగ్

బేతంచెర్ల: పాలిటెక్నిక్ కళాశాలలో చేరేందుకు బుధవారం నుంచి సెప్టెంబర్2వ తేదీ వరకు జరిగే చివరి కౌన్సెలింగ్ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాజేష్ తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్‌లో ఖాళీలు ఉన్నాయన్నారు. విద్యార్థులు తమ ఆప్షన్స్‌ను కాలేజీలోని సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవచ్చన్నారు.

వృద్ధురాలి మృతదేహానికి అంత్యక్రియలు

డోన్ టౌన్ : పట్టణంలోని హోసన్నా వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధురాలు పద్మావతమ్మ(70) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. బంధువులు ఎవ్వరు రాకపోవడంతో ద్రోణాచలం సేవా సమితి ఆత్మ బంధువు సభ్యులు ఆమెకు హిందూ సంప్రదాయంగా అంత్యక్రియలు నిర్వహించారు. అంతక్రియలకు మహమ్మద్ అలీ, చంద్రశేఖర్‌రావు ఆర్థిక సాయం చేశారని సమితి వ్యవస్థాపకులు షాదిఖానా రాజు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు గురుస్వామి, ఓమేశ్వరరెడ్డి, తాహెర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఆటో అపహరణ

డోన్ టౌన్ : పట్టణంలోని టీచర్స్ కాలనీ పాత గీతా ఐస్ ఫ్యాక్టరీ సమీపాన ఇంటి వద్ద ఆపి ఉంచిన ఆటోను గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి చోరీ చేశారు. ఆటో డ్రైవర్ రవి తన ఆటోను ఇంటి వద్ద పార్కింగ్ చేశాడు. ఉదయం లేచి చూడగా ఆటో లేకపోవడంతో సమీపంలోని సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఇద్దరు వ్యక్తులు ఆటోను తీసుకవెళ్లినట్లు గుర్తించి పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు బాధితుడు తెలిపారు.

నగరేశ్వర ఆలయ దారిలో రెండు రోజులుగా బైక్

పట్టణంలోని పాతపేట నుంచి నగరేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే దారిలో రెండు రోజులుగా తెలంగాణ రిజిస్ట్రేషన్‌తో ఉన్న బైకు ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. ఈ మేరకు మంగళవారం పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. బైకును స్టేషన్‌కు తరలించిన పోలీసులు బైకు ఎవ్వరిది.. ఇక్కడ రెండు రోజులుగా ఎందుకు ఉంది... అనే విషయాలపై విచారిస్తున్నారు.

నేడు,రేపు దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్

బనగానపల్లె: ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో తీసుకొచ్చిన కొత్త సాఫ్ట్‌వేర్ కార్డు ప్రైమ్‌ను నిరసిస్తూ ఆగస్టు 30, 31 తేదీల్లో దస్తావేజు లేఖర్లు పెన్‌డౌన్‌ను పాటించనున్నట్లు బనగానపల్లె దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్లు పేర్కొన్నారు. ఈ మేరకు సమ్మె నోటీసును మంగళవారం సబ్ రిజిస్ట్రార్ శ్రీధర్‌గుప్తాకు అందజేశారు. కార్యక్రమంలో దస్తావేజ్ లేఖర్లు, స్టాంప్‌వెండర్లు రామక్రిష్ణ, మల్లేష్, మధుసూదన్, మహమ్మద్ రఫీ, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాష, క్రీడా దినోత్సవం



డోన్ పాతపేట హైస్కూల్లో గిడుడు, ధ్యాన్‌చంద్ చిత్ర పటాలకు నివాళుర్పిస్తున్న దృశ్యం



కోవెలకుంట్ల బాలికోన్నత పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కోవెలకుంట్ల: తెలుగుభాష పండిత దురంధరుడు గిడుగు రామ్మూర్తి జయంతిని పురష్కరించుకుని మంగళవారం బనగానపల్లె నియోజకవర్గంలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక వాసవీ బొమ్మిడాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రామసుబ్బారెడ్డి, ప్రభుత్వ ఉన్నత, బాలికోన్నత, గురుకుల పాఠశాలల్లో హెచ్‌ఎంలు రాజయ్య, అరుణకుమారి, సౌభాగ్యలక్ష్మి, ఆర్టీసీ డిపో కార్యాలయంలో డీఎం తిరుపతయ్య, పరంధామ నిలయంలో రిటైర్డ్ లైబ్రేరియన్ పల్లె నరసింహారెడ్డి ఆధ్వర్యంలో రామ్మూర్తి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పిచారు. తెలుగు ఉపాధ్యాయులు ప్రవంతి, ప్రసాదమూర్తిని ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన తెలుగు గేయాలాపన, సాంస్కృక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణశశాంక, భాస్కర్‌రెడ్డి, నరేంద్రనాథరెడ్డి, నాగేశ్వరరెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ప్రవంతి కృష్ణవేణి, ధరణి, విజయలక్ష్మి, వందన, సుగుణ శ్రీపతి, మల్లికార్జున, వెంకటరమేష్, సుధీర్, శ్రీనవాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డోన్ టౌన్ : తెలుగు భాష, క్రీడా దినోత్సవాన్ని మంగళవారం ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనగా నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గిడుగు రామ్మూర్తి, ధ్యాన్ చంద్ చిత్ర పటాలకు ప్రిన్సిపాల్ భారతి, అధ్యాపకులు వీరాచారి, లోక్‌రాజు, చంద్రశేఖర్, మోహన్ నాయక్, లక్ష్మయ్య, పాపారావు విద్యార్థులు కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఆర్టీసీ డిపోలో మేనేజర్ శశిభూషణ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యాక్రమంలో కవి సర్వజ్ఞమూర్తి ముఖ్య అతిథిగా హాజరై తెలుగు బాషా గొప్పతనాన్ని పద్య, గద్య రూపంలో వివరించారు. పాతపేట హైస్కూల్‌లో హెచ్‌ఎం పద్మావతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి తెలుగు భాష గొప్పదనం, తెలుగు సంస్కృతిని వివరించారు.

తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయాలి

బనగానపల్లెరూరల్: తెలుగుభాషా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్వర్ణలతదేవి అన్నారు. మంగళవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో తెలుగుభాషా, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగుశాఖ అధిపతి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. గిడుగు రామమూర్తి, క్రీడా మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. తెలుగు రచయితలు హరినాథ్‌గౌడ్, మద్దిలేటిని ఘనంగా సన్మాంచారు. అదేవిధంగా వ్యాస రచన పోటీల్లో ప్రతిభకనబరచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం బాలగంగధర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుబాషా దినోత్సవం నిర్వహించారు. జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం జానకి ఆధ్వర్యంలో మండలంలోని టంగుటూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పర్వీన్‌భాను ఆధ్వర్యంలో తెలుగుబాషా దినోత్సవాన్ని, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

బనగానపల్లెరూరల్: క్రీడాకారులు హాకీ దిగ్గజం, మేజర్ ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యాక్షులు, యాగంటి ఆలయ మాజీ చైర్మన్ దొనపాటి యాగంటి రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని యాగంటిపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పద్మావతి ఆధ్వర్యంలో జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థినులకు నిర్వహించిన కబడ్డీ పోటీలను దొనపాటి యాగంటిరెడ్డి, సర్పంచ్ బండి వరలక్ష్మీ ప్రారంభించారు. ముందుగా ధ్యాన్‌చంద్, గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పిం చారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయసలహా మండలి చైర్మన్ బండి వరలక్ష్మీ, గ్రామ పెద్దలు ప్రసాదరెడ్డి, యామచిన్నపుల్లారెడ్డి, సుదాకర్‌రెడ్డి, శివరామిరెడ్డి, నాగసుసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ప్యాపిలి: మండల పరిధిలోని పీఆర్ పల్లి, రాచర్ల ఉన్నత పాఠశాలల్లో మంగళవారం తెలుగు భాష, క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గిడుగు వెంకటరామమూర్తి, హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హెచ్‌ఎంలు శ్రీధర్, ఉమాదేవి ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు అశోక్, సునీల్, తెలుగు ఉపాధ్యాయులు లక్ష్మీనాయక్, రాజకుల్లాయప్ప, చంద్రమోహన్ తదితరులను ఘనంగా సన్మానించారు.

బేతంచెర్ల: మండల పరిధిలోని సీతారామాపురం జెడ్పీ హైస్కూల్లో మాతృభాషా దినోత్సవాన్ని ఘనగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి, .హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు ఉపాధ్యాయుడు వెంకట శేషయ్య, పీఈటీ క్రిష్ణం రాజును ఘనంగా సత్కరించారు.

కొలిమిగుండ్ల: మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనది అనే భావం ప్రతి తెలుగు వారిలో కలగాలని ఎంఈఓలు రాజయ్య, అబ్దుల్ కలాం అన్నారు. మంగళవారం కొలిమిగుండ్ల ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తెలుగు పండితులు పాడిన పద్యాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం హుశేనయ్య, ఉపాధ్యాయులు వైఈఎస్ నారాయణరెడ్డి, పిల్లా సుబ్బయ్య, గుర్రప్ప, రమణయ్య పాల్గొన్నారు.

In the court of Principal Junior Civil Judge, Dhone
IA NO. 823/2022, NIA 570/2017 in O.S.No. 122/1994

1. Modisetty Lakshmi Narayana Setty died
2. Sivapuram Indhira Rani
3. Depot Manger,
APSRTC Dept No.1 Kurnoo, Kurnool Dt.
} Petitoner/ Defendants

-Vs-

1. Sivapuram Balanjaneyulu
2. Sivapuram Baghya Lakshmi Devamma,
W/o S.Balanjaneyulu, Age 65 Years,
House Wife, both are R/o H.No. 5-79,
Makamveedhi, Dhone & Mandal, Nandyal District
} Respondents/ Plaintiff

బహిరంగ వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని శివపురం భాగ్యలక్ష్మి భర్త శివపురం బాలాంజినేయులు గారు విభాగపు దావా ద్వారా O.S.No. 122/1994 పై కోర్టు వారి ద్వారా అర్ధభాగమునకు డిక్రీ పొందియున్నారు. మిగతా సగభాగమునకు ప్రతివాది అయిన శివపురం ఇందిరా రాణికి హక్కు కలదు. క్రింది షెడ్యూలు స్థిరాస్తిని రెండు సమభాగములుగా విభజించుటకు వీలుపడనందున పైన తెలిపిన కోర్టు వారు బహిరంగ వేలము ద్వారా విక్రయించి వచ్చిన విక్రయ మొత్తంను ఇరుపార్టీలకు సమానముగా పంచి కొన్న వారిని హక్కుదారులైన ఇరుపార్టీలతో రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా అడ్వకేట్/ కమీషనర్‌గా కానాల మహేష్, అడ్వకేట్ డోన్ గారిని నియమించడమైనది. కావున యావన్మందికి తెలియజేయడము ఏమనగా వేలం పాడదలచిన వారు 13-09-2023వ తేదీన క్రింది షెడ్యూలులో కనపరచిన స్థిరాస్తి దగ్గర ఉదయం 11.00 గం॥ ని॥లకు వేలము జరుగును. వేలములో పాల్గొనవచ్చును. వేలం షరతులను గురించి అడ్వకేట్ కమీషనర్ గారిని సంప్రదించగలరు.

షెడ్యూలు: కర్నూలు డివిజన్ ప్రస్తుతం నంద్యాల జిల్లా రిజిస్ట్రేషన్ డివిజన్ డోన్ సబ్ డివిజన్, డోన్ పట్టణ పరిధిలో గల పాత ఇంటి నెం. 164 మరియు కొత్త ఇంటి నెం. 455 మరియు ప్రస్తుత ఇంటి నెం. 5/79

ఇంటి కొలతలు (గ్రౌండ్ ఫ్లోర్) : తూర్పు-పడమర: 16 1/2 అడుగులు, ఉత్తరం-దక్షిణం: 64 అడుగులు (H.C. 5.03x19.51)

మొదటి అంతస్తు ఇంటి కొలతలు: తూర్పు-పడమర: 16 1/2 అడుగులు, ఉత్తరం-దక్షిణం: 36.9 అడుగులు (H.C. 5.03x11.04)

హద్దులు: తూర్పు: రాజా సిద్దయ్య ఇల్లు, **పడమర:** మాకం అనంత సుబ్రమణ్యం గారి ఇల్లు, మేద ప్రస్తుతం మాకం నాగరాజు, **ఉత్తరం:** పబ్లిక్ రస్తా, **దక్షిణం:** రస్తా

ప్రధాన రోడ్డు ఉత్తరదిశగా సింహద్వారం కలిగి మరియు ఇంటి వెనుక ద్వారం దక్షిణ దిశగా కలిగి ఉన్న ఇల్లు.

కమీషనరు గారి మద్దతు విలువ అరవై లక్షల రూపాయలు మాత్రం (రూ॥లు 60,00,000-00)

కోర్టు వారి ఉత్తర్వు మేరకు

కానాల మహేష్, అడ్వకేట్/ కమీషనర్, డోన్, సెల్: 94416 56595